అందరూవున్నా
ఎవరూలేని
అనాధగా అతను
బ్రతకడానికి కారణం?

# దగాపడిన మనిషి

విన్నకోట సుశీలాదేవి కథ

గ్రీష్మకాలం.

పైన ఎండ మాడ్చేస్తోంది!

కాలికింద హవాయి చెప్పులు అరిగిపోయి మడమల దగ్గర రోడ్డు మీది తారు అంటుకుని భగ్గుమంటోంది!

వేడిగాలి రెండు చెవుల్లోనూ హోరుమంటోంది! చొక్కా చెమటకు తడిసిపోయి, ఒంటికి అతుక్కుని చికాకు కలిగిస్తోంది!

కానీ, వీటినేమీ పట్టించుకోకుండా నిరంజన్ నడుస్తున్నాడు. ఈ శారీరక బాధని మించి అతని మనస్సు ఎంతో రెట్టింపు దిగులుతో క్రుంగిపోతోంది.

ఘనీభవించిన అగ్ని పర్వతం పగిలి లావా పెల్లుబికినట్లు అతని మనస్సులో అవమానాగ్ని జ్వాలలు చెలరేగుతున్నాయి.

దానిక్కారణం అతని జీవితంలో జరిగిన సంఘటనలు: కావలసినవాళ్ళు కావాలనుకున్నవాళ్ళు మనస్సుపై వేసిన సమ్మెట పోటులు, చేసిన ద్రోహాలు, గుర్తుకొచ్చి భయపడుతున్నాడు. బాధపడుతున్నాడు.

ఆ క్షణంలో అతని మనస్సులో ఎన్నో దుఃఖవీచికలు కనబడని గాయపు మచ్చల్లా మిగిలిపోయిన సంఘటనలు ఒక్కసారి అతని కళ్లముందు కలలాడాయి!

** ** **

చాలారోజుల క్రితం:

రాత్రి ఏడుగంటల వేళ

ఇంటికి వచ్చాడు నిరంజన్

ఇల్లంతా సందడిగా వుంది!

"ఎవరైనా బంధువు లొచ్చారేమో అనుకున్నాడు నిరంజన్.

"అన్నయ్యాం! పెద్దక్క వచ్చింది"



అంటూ నిరంజన్ వాకెట్లో వుండగానే చిన్నతమ్ముడు వార్త అందించాడు.

'అలాగా' అనుకుంటూ లోపలకు అడుగుపెట్టాడు నిరంజన్:

నిరంజన్‌ని చూడగానే అక్క పలకరించింది. వినకుండానే గదిలోకి వెళ్లిపోయాడు.

"అమ్మా! వీడిలా చిక్కిపోయాడేమిటి?–" జానకిగొంతు ఖంగుమని మ్రోగుతోంది!

బెంగ పెట్టుకుంటే ఎలా... మా మరిదిని చూడు అంటూ మొదలెట్టిన అక్కగారి గొప్పలు వినలేక తలుపు మూసుకున్నాడు నిరంజన్:

'పెళ్ళయ్యాక ఆడవాళ్లకి అత్తింటివారే అన్ని విధాలా అధికులుగా కనిపిస్తారేమో' అనుకుంటూ నిరంజన్ మంచం మీద పడుకుని కళ్లు మూసుకున్నాడు.

"అన్నయ్యా! అమ్మ అన్నానికి రమ్మంటోంది" చెల్లెలు తలుపు బాదుతోంటే మెలకువ వచ్చింది నిరంజన్‌కి.

లేచి వంటింట్లోకి వెళ్లాడు. పిల్లలు గోల చేస్తున్నారు. అక్కడ వుండలేకపోయాడు నిరంజన్ గిరుక్కున వెనక్కు తిరిగాడు అది చూసి జానకి.

"అదేమిట్రా? వెళ్లిపోతున్నావ్?" అనడిగింది.

"తర్వాత తింటాలే" పొడిగా అన్నాడు.

"ఏమి[్రా ఇలా తయారయ్యావ్! రాకరాక వచ్చానా? ఆప్యాయంగా ఒక్క మాట మాట్లాడలేదు. పిల్లల్ని కూడా పలకరించలేదు! వాళ్లతో కలిసి భోజనం చేస్తావనుకుంటే అదీ కాదని వెడుతున్నావ్" అని విస్ఫారంగా:

"తన మనసులో దుఃఖం ఈవిడకేం తెలుసు. పాతిక వేలు కట్నం ఇస్తే కులుకుతూ పెళ్లి చేసుకుంది" కసిగా అనుకున్నాడు.

"అక్కయ్యా! ఎందుకలా అన్నయ్యని సాధిస్తావ్! నేనున్నాను కదా వాసి బదులు కూడా మాట్లాడటానికి" అపుడే ఇంట్లోకి వస్తున్న రఘు అన్నాడు. నిరంజన్ గదిలోకి వచ్చిన వాళ్ళమాటలు స్పష్టంగా వినబడసాగాయి.

"రఘూ! నువ్వు డిగ్రీ చదివాక ఏం చేస్తావ్! ఎం.ఎ. చదువుతావా?" ఇంకా చదువా? అటువంటి పిచ్చిపని ఎప్పుడూ చెయ్యను. "అసలు నేను చదివిందే ఎక్కువ. ఒక మంచి వుద్యోగం చూసుకో వాలనుకుంటున్నాను" అన్నాడు రఘు.

ఆ మాటలకు ఫక్కున నవ్వింది జానకి.

"ఎం.ఎస్సీ చదివిన అన్నయ్యకే వుద్యోగం లేదు. నీకెవ్వరా వుద్యోగం ఇచ్చేది!"

ఆ మాటలు వినగానే గదిలో కూర్చున్న నిరంజన్ మనస్సు భగభగ మండింది. ఎక్కడికి వచ్చినా ఒకటే గోల. అందరికీ ప్రతిక్షణం తన వుద్యోగం గూర్చే చర్చ! ఈ మనుషులూ, సమస్యలూ లేని ఏ అరణ్య ప్రాంతాలకో పోతే బాగుంటుందేమో? అనుకున్నాడు.

"అక్కయ్యా! వుద్యోగాలకి డిగ్రీలు అక్కర్లేదే! బుర్రలో తెలివీ గుండెలో ధైర్యం వుంటే ఈ లోకంలో వుద్యోగం దొరకడం చాలా తేలిక" అన్నాడు రఘు.

"అయితే అన్నయ్యకు అవి లేవంటావా?"

"వాడి గురించి నాకు తెలీదుగానీ, నేను మాత్రం త్వరలో వుద్యోగస్తుడిని కాకపోతే చూడు" రఘు సవాల్ చేశాడు.

నిరంజన్ వాళ్ల మాటలు ఇక వినలేక తలుపేసుకున్నాడు! భోజనానికి కూడా బయటికి రాలేదు! ఆకలితో, ఆలోచనల్తో అతనికా రాత్రి శివరాత్రే అయింది!

** ** **

మర్నాడుదయం నిరంజన్ బయటికి వెడ్తుండగా 'నరేన్' నీతో కొద్దిగా మాట్లాడాలి! అంది జానకి.

నిరంజన్ ఆగి "ఆ చెప్పేదేదో రెండు మాటల్లో చెప్పు! నేను త్వరగా వెళ్లాలి" అన్నాడు విసుగ్గా!

తమ్ముడలా కఠినంగా మాట్లాడటం బాధ కలిగించినా లేని నవ్వు తెచ్చుకుని "అలాగేలే కూర్చో! అంది. కానీ నిరంజన్ కూర్చోలేదు. నిలబడే వున్నాడు. అయినా ఇక తర్కించకుండా మొదలు పెట్టింది జానకి. "నరేన్! గుడివాడలో మా పినమావగారున్నారు. నీకు తెలుసుగా వాళ్లమ్మాయిని నీకివ్వాలనుకుంటున్నారు" అంది.

''వాకా! పెళ్లా! వుద్యోగం రానీ!''

''ఉద్యోగం కూడా ఆయనే వేయిస్తాట్ట! ఆయన చాలా పలుకుబడిగల మనిషిలే'' అంది. ఆ మాటతో నిరంజన్ ముఖం ఎర్రబడింది. ''ఇంకొకళ్ల దయాదాక్షిణ్యాల మీద ఆధారపడటం నాకిష్టం లేదు'' అన్నాడు కఠినంగా!

''నాకు తెలుసు నువ్విలా అంటావని'', కానీ కాస్త మంచీ చెడూ ఆలోచించు. నీకు చదువై నాలుగేళ్లయింది. ఇంతవరకూ వుద్యోగం రాలేదు. అసలొస్తుందో! లేదో తెలీదు. నాన్న నీ మీద ఎన్నో ఆశలు పెట్టుకుని చదివించాను. ఎంతో అప్పుచేశారు. నీ వెనక ఇంకా పిల్లలున్నారు. నాన్న వచ్చే ఏడు రిటైరవుతున్నారు. కుటుంబ పరిస్థితి ఎలా వుందో చూశావా! నీకు వుద్యోగం రాకపోతే అందరూ అడుక్కుతినక తప్పదు! నీ పట్టుదలలు, పంతాలు కాదు. కుటుంబం గురించి ఆలోచించు. రః పెళ్ళి చేసుకుంటే బంగారంలాటి వుద్యోగం వస్తుంది''.

అక్కయ్యా! వుద్యోగం కోసం నేనెవ్వరి మీదా ఆధారపడను. నా అంతట నేనే వుద్యోగం సంపాదించుకుంటాను. వుద్యోగం రాకపోతే నిరుద్యోగిగానే ఛస్తాగానీ, ఆత్మాభిమానాన్ని మాత్రం చంపుకోలేను అన్నాడు కఠినంగా.

నరేన్! ఇంత వయసొచ్చినా ఇంకా నాన్నగారి మీద ఆధారపడుతూ బ్రతకడానికి సిగ్గులేదా? చిరాగ్గా అంది జానకి.

''అవును. ఇప్పటికీ సిగ్గుపడుతున్నాను. ఆ పెళ్లి చేసుకుని ఇంకా సిగ్గులేని జీవితాన్ని గడపలేను అంటూ ముందుకు నడిచాడు.

పెళ్లంటే తనకెన్నో అభిప్రాయాలున్నాయి! తను వుద్యోగం కోసం పెళ్లి చేసుకోలేడు. తను సుజాతని చేసుకోవాలని కోరుకుంటున్నాడు. త్వరలో వుద్యోగం సంపాదించుకుని సుజాతని పెళ్లి చేసుకోవడమే తన లక్ష్యం!

''హుం... దేనికైనా ప్రాప్తం వుండాలి!

## ఆఫీసర్



''డాక్టర్ మా పెళ్ళయ్యి సంవత్సరమైంది, కాని మావారు నాదరి చేరటం లేదు''

''మీ వారేం చేస్తారు?''

''సెన్సార్ ఆఫీసర్''

''...!!''

– సిహెచ్.వి.వి.ఎస్.మూర్తి (కొమరగిరిపట్నం)

బుద్ధుల్ని బట్టే రాతలుంటాయి'' అంటూ జానకి నిట్టూర్చడం చెవినపడి వేగంగా అడుగులు వేశాడు నిరంజన్''.

** ** **

నిరంజన్ ఇంటి నుండి బయటపడి తిన్నగా ఎంప్లాయిమెంటు ఆఫీసు వేపు నడవసాగాడు. ఉదయం తొమ్మిది గంటలవ డం వలన రోడ్లన్నీ జనంతో కిక్కిరిసిపోయి వున్నాయి.

రోడ్లమీద జనం చెమటలు కక్కుకుం టూ పరుగెడుతున్నారు. వారిని చూసి నవ్వుకున్నాడు.

ఎక్కడికి బాబూ! ఏమా పరుగులు. మీరు వుద్యోగస్తులా? లేక వుద్యోగాల కోసం నాలా పరుగెడుతున్నారా? ఎవరు ముందు వెడితే వాడికే వుద్యోగం అంటే తనూ పరుగెడ్తాడు. కాలేజీలో రన్నింగ్ రేస్‌లో ఫస్టు వచ్చాడు! లాంగ్‌జంప్, హైజంప్‌లో ఫస్టు.

కానీ అవన్నీ ఎవరికి కావాలి?

నీ మెరిట్ అక్కర్లా! జనరల్ నాలెడ్జి అక్కర్లా!

మరేం కావాలి? లంచమా?...

కానీ అది తనివ్వలేదు. అక్క పెళ్లికి చేసిన అప్పే తండ్రి తీర్చలేదు. ఇక కొడుకులంచేం ఇస్తాడు? అయితే తనిలా నిరుద్యోగిగానే వుండిపోవాలా?

''అన్నయ్యా! ఇక్కడ నిలబెడ్డావే?'' ఆ మాటకు నిరంజన్ తల త్రిప్పి చూశాడు. రఘు, మరో స్నేహితుడితో స్కూటర్ మీద కూర్చుని వున్నాడు.

''ఎంప్లాయిమెంట్ ఆఫీసుకు వెళ్లాలని, ఇంతకీ నువ్వెక్కడ నుండి? ''అర్జంటు పని మీద తిరుగుతున్నాలే... ఇతడు నా ఫ్రెం డు దివాకర్''!

చక్కగా ముస్తాబై స్టైలిష్‌గా వున్న దివాకర్‌ని చూసి అసూయపడ్డారు నిరంజన్

''నేను వెడుతున్నాను'' గబగబా అడుగు లేశాడు నిరంజన్. ''మా అన్నయ్య పాపం! వుద్యోగం రాలేదని దిగులుపడుతున్నాడు. బొత్తిగా చొరవా ధైర్యం లేవు... ప్చ్! ఎలా బ్రతుకుతాడో?'' అంటూ నవ్వాడు రఘు.

ఆ నవ్వు నిరంజన్ గుండెల్లో శూలంలా దిగింది.

తనకు చొరవా? ధైర్యం లేవా?

అంటే ఏం చెయ్యాలి?

రిక్షా తొక్కాలా? బూట్‌పాలిష్ చెయ్యాలా?

తను ఎం.ఎస్సీ ఫస్టుక్లాసులో పాసయ్యా డు. ఎన్నో మెరిట్ సర్టిఫికేట్లు పొందాడు. అలాటి తను అటువంటి పనులు చెయ్యగల డా? ఒక వేళ తను చేస్తానని అన్నా కూడా తన మీద ఎన్నో ఆశలు పెట్టుకున్న తన వాళ్లు ఏమంటారు?

వారం రోజుల క్రితం జరిగిన సంఘటన హఠాత్తుగా గుర్తుకొచ్చింది నిరంజన్‌కి.

''నానా! నేను త్వరలో వుద్యోగంలో చేరబోతున్నాను'' రఘు ఒక్కసారిగా బాం బు పేల్చాడు.

ఆ మాటకు గదిలో పడుకున్న నిరంజన్. హాల్లో కూర్చున్న తండ్రి వంటింట్లో తల్లి అంతా ఆశ్చర్యపడ్డారు!

"నీకు వుద్యోగమా?"

"ఆ! నాకే"

"ఎంఎస్సీ చదివిన అన్నయ్యకే వుద్యోగం లేదు. బి.ఎ. తప్పని వాడివి. నీకు ఉద్యోగమిచ్చే తలమాసిన వాడెవ్వడా? అన్నాడు తండ్రి వెటకారంగా.

"తల మాసినవాడు కాదు నాన్నా! తలవున్న వాడే!"

"ఏమిట్రా? నువ్వు చేయబోయే వుద్యోగం?"

"మా ఫ్రెండొకడు మందులషాపు పెడుతున్నాడు! దానికి నన్ను చెయ్యమన్నాడు'

"ఏమిటీ! మందులమ్మే వుద్యోగమా! సిగ్గులేదూ. అటువంటి పని చెయ్యడానికి!"


"సిగ్గెందుకు? ఆఫీసర్ల వుద్యోగాలు మనకురావు. అనవసర భేషజాలకు పోయి కడుపు మాడ్చుకునే కంటే ఇది మంచిదేగా... నా ఫ్రెండు నెలకు అయిదొందలు ఇస్తానన్నాడు" అన్నాడు రఘు!

"నువ్వెన్ని చెప్పినా రాజు బంటు ఒక్కటి కాదురా... అదృష్టహీనులకు బుద్ధులు కూడా అల్పంగానే వుంటాయి! ఛీ! ఛీ! నా పరువు తీస్తున్నావురా!" తండ్రి కోపంగా అన్నాడు.

"హుం... పరువు ప్రతిష్ఠ వీటిని పట్టుకుని వ్రేలాడితే మనలాంటి మధ్య తరగతి కుటుంబీకులు ఎందుకూ పనికిరాకుండా పోతారు. నువ్వు చెప్పే ఆ ఆఫీసరు వుద్యోగాలు నాకొద్దు. కావాలంటే అన్నయ్యకు ఇప్పించు! నన్ను మాత్రం ఇలా బ్రతకనీ..." అంటూ విసురుగా బయటకు వెళ్లాడు రఘు.

"ఛీ! ఛీ! వెధవ నా కడుపున చెడపుట్టాడు. వీడు ఏ ఆఫీసరో అయితే చూసి సంతోషిద్దామనుకున్నా! నాకాదృష్టం వుండొద్దా! ఈ ముష్టి బతుక్కి వీడికి డిగ్రీ చదువులెందుకు! డబ్బు దండగ... ఎన్నో బాధలు పడి వీడిని చదివిస్తే చివరికిదా

## మాట్లాడే కెమేరా



ఫోటోలు తీయించుకోవడం అందరికీ సరదాయే! రకరకాల పోజులో ఫోటోలు తీయించుకుంటారు. అయితే నలుగురి ముందు మనకే ఇష్టం వచ్చినట్లుగా ఫోటోలు తీయించుకోవడం సిగ్గే. అందుకే ఎవరూ లేకుండా ఫోటోలు తీయించుకోడానికి 'మాట్లాడే కెమెరా'ను కొత్తగా తయారు చేశారు జపాన్ వాళ్ళు. లైటింగ్ చాలకపోతే ఫ్లాష్ కావాలని, దూరం సరిపోకపోతే దూరం జరగమని దగ్గరకు రమ్మని చెప్పుతుంది ఆ కెమెరా. ఇవి ఇంకా మన ఊరు రాలేదు.?

—పి.వి. ప్రభాకర్ దత్తు

ఏదు చేసేది? ఆవేశంతో మండిపడ్డాడాయన.

"పోనీలెండి! వాడి సంగతి మీకు తెలుసుగా. ఒట్టి మొండివాడు. వాడిని వదిలెయ్యండి! పెద్దాడు మీ కోరిక తీరుస్తాడు లెండి! వాడు తప్పకుండా పెద్ద వుద్యోగమే చేస్తాడు" తల్లి సర్ది చెప్పసాగింది!

ఆ మాటలకు ఆయన కొంత శాంతించి "అవునే! ఇక నా ఆశలన్నీ వాడి మీదే పెట్టుకున్నా! వాడే మనల్ని వుద్ధరించాలి" అన్నాడాయన కొంత స్తిమితపడి.

వాళ్ల మాటలు వింటోంటే నిరంజన్‌కి సంతోషం గర్వం కలిగాయి.

"వాళ్లకు తన మీద ఎంత నమ్మకం!" ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవాలి! అనుకున్నాడు నిరంజన్.

ఆ దృఢమైన నిశ్చయంతోనే. ఆ సాయంత్రం తన స్నేహితుల్ని కలిసినప్పుడు వాళ్లతో చెప్పాడు.

"నేను మీతో కలిసి క్యాంటీన్ పెట్టడానికి సిద్ధంగా లేనురా", నిరంజన్ మాటలు విని వాళ్లు ఆశ్చర్యపోయారు.

"నిన్న నువ్వేకదా ఈ ఆలోచన చెప్పింది".

"నిజమే! కానీ ఇప్పుడు కాదంటున్నాగా!"

"ఇంతలోనే మనస్సు మారడానికి కారణం ఏమిటి?

"కారణం అడక్కండి... అంతే" అన్నాడు నిరంజన్.

"వాడికేపన్నా ఆస్తి కలిసొచ్చిందేమో?" అన్నాడొకడు.

"కూతురితో పాటు వుద్యోగం కూడా ఇచ్చే అల్లుడుగారు దొరికారేమో?" మరొకడు కామెంట్ విసిరాడు నవ్వుతూ.

నిరంజన్ దేనికీ సమాధానం చెప్పలేదు.

"సరే! నువ్వు మాతో కలవకపోయినా. మేము మాత్రం క్యాంటీన్ పెడుతున్నాం! అన్నారు.

నిరంజన్ మాట్లాడలేదు. తనకాఫీసరు వుద్యోగం వస్తే వాళ్ల క్యాంటీన్‌లోనే తినాలేమో?" నవ్వుకుంటూ వచ్చేశాడు నిరంజన్.

ఆ సాయంత్రం ఆ విషయమే సుజాతతో చెప్తే అంతా విని సుజాత!

"మంచి పని చేశావ్! అంత హీనస్థితికి దిగజారాల్సిన ఖర్మ నీకేం పట్టింది. నీకు చక్కని వుద్యోగం వస్తుంది. నేను చెప్పాను చూడు. అంటూ నవ్వింది.

సుజాత మాటల్తో అతనికెంతో వుత్సాహం వచ్చింది.

"నరేన్! ఒక్క విషయం! నాన్న ఇంక ఎంతోకాలం నా పెళ్లి చెయ్యకుండా వుండడు. నాకు తెలీకుండా ప్రయత్నాలు జరుగుతున్నాయి" అంది ఎటో చూస్తూ!

సుజాత తను డిగ్రీలో క్లాస్‌మేట్స్! అప్పుడే తమ మనుసులు కలిశాయి. సుజాత డిగ్రీలో చదువు ఆపేసింది. కానీ ఇంతకాలం తన కోసమే పెళ్లి చేసుకోకుండా వేచి వుంది! సుజాత కోసమైనా తనకు త్వరలో వుద్యోగం రావాలి!

"సుజాతా! మనం ఇప్పుడే పెళ్ళి

చేసుకుందాం!'' సుజాత దక్కదేమోనన్న భయంతో ఆరాటంగా ...గాడు.

కానీ సుజాత ఒప్పు...

''నాకిష్టం లేదు నరేన్! ...గం దొరికాక పెళ్లి! ఇప్పటికే నువ్వు ...ల్లో మీద ఆధా...న్! నేను కూడా నీకు తోడయితే ఎంత ...్యంగా వుంటుంది?'

''కానీ సుజా...''

''నీ భయం నాకు తెలుసు! నిన్ను తప్ప ఎవ్వరినీ పెళ్లి చేసుకోను! లేకపోతే ఇలాగే వుండిపోతాను!'' అంది ప్రతిజ్ఞ చేస్తున్నట్లు!

నిరంజన్ ఉద్వేగుతున్న ఆనందంతో సుజాత చేతిని పట్టుకుని ''సుజా! నేను చాలా అదృష్టవంతుడిని!'' అన్నాడు!

ఆ క్షణంలో... సుజాత. ఆమెపై ప్రేమ తప్ప మిగిలిన ప్రపంచం శూన్యమైపోయింది నిరంజన్‌కి!

** * **

పై సంఘటనలు జరిగిన చాలా రోజుల తర్వాత.


ఒకే సాయంత్రం వేళ...

రఘు ఇంట్లో అందరికీ బట్టలు తెచ్చాడు! తల్లి చేతికి వేయి రూపాయలిచ్చి ''అమ్మా! ఇంట్లో ఖర్చులకు వుంచు'' అన్నాడు.

రఘు తెచ్చిన బట్టలు, ఇచ్చిన డబ్బు చూసి అందరూ మురిసిపోయారు. తల్లిదండ్రులు ఆనందంతో వుక్కిరిబిక్కిరయ్యారు.

''నాన్నా! ఇప్పుడేమంటావ్! ఏం మందులషాపు పెట్టిన వేళమంచిది! ఇక నుండీ మనింట్లో కనకవర్షమే! అంతేకాదు నేను షాపులో పార్ట్‌నర్‌గా కూడా చేరబోతున్నాను'' అన్నాడు రఘు. ఆ మాటలకు తండ్రి సంతోషిస్తూ...

''నాకు తెల్సురా రఘూ! నువ్వు ఎప్పటికైనా పైకి వస్తావని. మీ అన్నయ్య వున్నాడు చూడు! వాడికి నీలా తెలివి



వేస్తూ వుంటేగా! ఆఫీసరు వుద్యోగమే రావాలని కూర్చున్నాడు. కానీ పరిస్థితులను బట్టి మనమూ మారాలి!''

నిరంజన్ ఆ మాటలు వినలేకపోయాడు. బాధా, ఆశ్చర్యమూ కూడా కలిగాయి.

ఒకప్పుడు రఘుని తిట్టిన వీళ్లేనా? ఇప్పుడిలా మాట్లాడేది! మనుషులు ఇంత త్వరలో ఎలా మారతారు? బహుశా డబ్బు ప్రభావమేమో?

''అన్నయ్యా! నీకూ బట్టలు తెచ్చాను. ఇప్పటికైనా ఆ కుళ్లు కంపుకొట్టే బట్టల్ని విడిచి వీటిని కట్టుకో'' అన్నాడు.

నిరంజన్ వాటి వేపు కన్నెత్తి కూడా చూడకుండా వీధిలోకి వచ్చాడు. రెండడుగులు వేసేసరికి సుజాత తండ్రి ఎదురయ్యాడు. చేతిలో శుభలేఖల్తో...

''నిరంజన్! ఇలారా! ఇదుగో శుభలేక'' మా అమ్మాయి సుజాత పెళ్లి! వచ్చేవారం వరుడు...'' అంటూ వివరాలు చెప్తూ నిరంజన్ చేతిలో ఒకటి వుంటాడు!

నిరంజన్ తెల్లబోయాడు.

''సుజాత ఒప్పుకుంటూ!'' అనడిగాడు.

''ఎందుకు ఒప్పుకోదు! అందం, ఆస్తి, ఆఫీసరు వుద్యోగం'' అన్నీ వున్నాయి వరుడికి. ఆనందంగా అంగీకరించింది'' నవ్వుతూ అన్నాడాయన.

నిరంజన్ స్పృహ తప్పుతున్న శరీరాన్ని అదుపులోకి తెచ్చుకుంటూ ముందుకు నడిచాడు.

** ** **

గతాన్ని గురించి ఆలోచిస్తూ నడుస్తున్న నిరంజన్ శరీరం చైతన్యం కోల్పోయి చాలా సేపయింది. మనస్సు వర్తమానం నుండి మరలి, భూత భవిష్యత్తులలో విహరిస్తోంది.

సుజాత ఎంత మోసం చేసింది? తనతో మాట మాత్రం చెప్పకుండా పెళ్లికి సిద్ధపడింది. సుజాత పూర్తిగా అవకాశవాది.

సుజాత కాదు... తన కన్న తల్లిదండ్రులు కూడా అవకాశవాదులే! రఘు వాళ్లురాళ్లు సంపాదిస్తున్నాడని అతడిని అందలం ఎక్కించి, తనని అగాధంలోకి తోశారు. అందరూ మోసగాళ్లు! తన జీవితాన్ని విలువునా నాశనం చేసినవాళ్లే!

మనస్సూ, శరీరం స్వాధీనం తప్పి తూలిపోతున్న నిరంజన్‌ని వెనకనుండి ఒక లారీ వచ్చి ముందుకు పడేసింది.

నిరంజన్ పేవ్‌మెంట్ మీద పడ్డాడు.

తలకు బాగా దెబ్బ తగిలింది.

క్షణాలో స్పృహ కోల్పోయాడు. తిరిగి కళ్లు తెరిచే సరికి తను హాస్పిటల్లో వున్నట్లు గ్రహించుకున్నాడు నిరంజన్.

''అమ్మయ్య! కళ్లు తెరిచారా. ఇక మీకేం ఫర్వాలేదు. మీ వాళ్లెవరో చెప్పండి. కబురు చేస్తాం'' డాక్టరు అన్న మాటలకు పూర్తిగా స్పృహలోకి వచ్చాడునిరంజన్.

తెల్లని హాస్పిటల్ గోడల వేపు చూస్తూ ''నాకెవరూ లేరు డాక్టర్! నేను అనాధను'' అన్నాడు నిరంజన్ బాధను దిగమింగుతూ! ●